ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
ఆదివారం 3 మార్చి 2024





కాసిపేటలో ఇంటి ఎదుట డ్రైనేజీని శుభ్రం చేసుకుంటున్న యజమాని



మందమర్రిలో పన్నులు వసూలు చేస్తున్న సిబ్బంది

నత్తనడకన ఆస్తి పన్ను వసూళ్లు

- నెలాఖరుతో ముగుస్తున్న ఆర్థిక సంవత్సరం
- సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేకాధికారుల నియామకం
- అదనపు బాధ్యతలు భారమంటున్న అధికారులు

కాసిపేట, మార్చి 2: పంచాయతీల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే ఇంటి పన్నులు జిల్లాలో నత్తనడకన వసూళ్లవుతున్నాయి. ఈ నెలాఖరులోగా నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు ప్రణాళిక బద్ధంగా పన్నుల వసూలు చేపట్టినప్పటికీ లక్ష్యానికి దూరంగా ఉన్నారు. జిల్లా గతేడాది ఇంటి పన్నుల వసూళ్లలో రూ.1.78 కోట్లు వెనుకబడి ఉంది. జిల్లాలోని 16 మండలాల్లో 311 గ్రామపంచాయతీలు ఉండగా వీటిలో బెల్లంపల్లి మండలం 58 శాతంతో చివరి స్థానంలో ఉండగా 100 శాతం వసూళ్లతో కన్నెపల్లి మండలం ముందు వరుసలో ఉంది. 81 శాతం పన్ను వసూళ్లతో భీమిని మండలం ద్వితీయ స్థానంలో ఉంది. పన్నుల వసూలు సరిగ్గా జరగకపోవడంతో ఆఫీసు నిర్వహణ, స్టేషనరీ కొనుగోలు, కరెంటు బిల్లుల చెల్లింపు, సిబ్బంది జీతాలకు ఇబ్బందిగా మారుతుంది. అధికారుల అలసత్వం వల్ల ఆశించిన స్థాయిలో పన్నుల వసూళ్లు జరగడం లేదనే ఆరోపణలున్నాయి.

పన్నుల వసూళ్లు వంద శాతం పూర్తి చేస్తాం
వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి



ఈ యేడాది వంద శాతం ఇంటి పన్నులను వసూలు చేస్తాం. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి పన్నులను వసూలు చేపడుతాం. పన్నుల వసూళ్లలో వెనకబడిన మండలాల్లో పర్యటించి వసూళ్లు పూర్తి చేసేందుకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పూర్తి చేస్తాం.

పన్నుల వసూళ్లలో వెనకంజ

జిల్లాలో ఈ యేడాది రూ.6.07 కోట్ల పన్నుల వసూళ్లు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.4.18 కోట్లు పన్నులు వసూలు చేసి 68 శాతంతో ఉంది. ఇంకా రూ.1.89 కోట్ల పన్నులు వసూలు చేయాల్సి ఉంది. పన్నుల వసూళ్ల కోసం జిల్లా అధికారులు చొరవ చూపిస్తున్నప్పటికీ నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోకపోవడం ఆందోళన కలిగిస్తుంది.

గాడి తప్పిన పల్లె పాలన

సర్పంచుల కాల పరిమితి ముగియడంతో పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించారు. అందుబాటులో లేని అధికారులతో పల్లెపాలన గాడి తప్పింది. పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదు. డ్రైనేజీల్లో చెత్తపేరుకు పోయి దుర్గంధం వెదజల్లుతుంది. తాగునీటి కటకట, నర్సరీల నిర్వహణ లేక మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కల సంరక్షణకు వేయాల్సిన గ్రీన్‌మ్యాట్‌లు కనిపించడం లేదు. పంచాయతీల్లో పాత పనులు నిలిచిపోగా, కొత్త పనులు కొనసాగడంలేదు. దీంతో పంచాయతీల అభివృద్ధికుంటు పడింది.

అదనపు బాధ్యతల భారం

జనవరి 31తో పదవీ కాలం ముగిసిన సర్పంచుల స్థానంలో ప్రత్యేకాధికారులు అందుబాటులోకి వచ్చారు. పంచాయతీలకు సరిపడ అధికారులు లేక ఒక్కో అధికారికి 8 పంచాయతీలకు పైగా ఇన్‌చార్జీలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులు అంటున్నారు. సమస్యలు చెబుదామంటే అధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మున్సిపాలిటీ పన్నుల లక్ష్యం సాధించేనా...
లక్ష్యం రూ.2.20 కోట్లు, వసూలైంది రూ. 1.20 కోట్లు

మందమర్రిటౌన్: మందమర్రి మున్సిపాలిటీకి 2023-24 ఆర్థిక సంవత్సరం రూ.2.20 కోట్ల పన్నుల లక్ష్యం విధించారు. ఇప్పటి వరకు రూ.1.20 కోట్ల పన్నులు మాత్రమే వసూలయ్యాయి. మున్సిపాలిటీలో 14,500 గృహాలు, 450 దుకాణ సముదాయాలున్నాయి. పన్నుల వసూళ్లకు నెల రోజుల సమయం మాత్రమే ఉంది. ఇంకా కోటి రూపాయల పన్నులు వసూలు చేయాల్సి ఉంది. ఇందులో ప్రధానంగా విద్యుత్ కార్యాలయం రూ.2.50 లక్షలు బకాయిలు, రైల్వే క్వార్టర్స్ నుంచి రూ.6 లక్షలు, తహసీల్దార్ కార్యాలయం లక్ష, బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం లక్ష బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. పన్నులను వసూలు చేయడానికి మున్సిపాలిటీ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి వసూలు చేస్తున్నారు. పట్టణంలో ఫంక్షన్ హాల్‌లు 5, కళాశాలలు, పాఠశాలలు 8కి పైగా ఉన్నాయి. వీటి ద్వారానే దాదాపు రూ.25 లక్షలు వస్తున్నాయి. పట్టణంలో 24 వార్డుల్లో పన్నులు వసూలు చేయడానికి మున్సిపాలిటీలో సిబ్బంది లేకపోవడంతో పన్నుల వసూళ్లపై ప్రభావం పడుతుంది. పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీలో పన్నులు పూర్తిగా వసూలు అయితేనే కాంట్రాక్టు కార్మికులకు వేతనాల చెల్లించడం జరుగుతుంది. పన్నులు చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించడానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

లక్ష్యాన్ని సాధిస్తాం

వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ మున్సిపాలిటీకి నిర్ధేశించిన పన్నుల లక్ష్యాన్ని సాధిస్తాం. గృహ సముదాయాలతోపాటు దుకాణ సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పన్నులను వసూలు చేసేందుకు బృందాలుగా సిబ్బందిని ఏర్పాటు చేశాం. సిబ్బంది గ్రూపులుగా విడిపోయి పన్నులను వసూలు చేస్తున్నారు. ప్రజలు పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి.

వ్యాపార కేంద్రాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పని సరి



నస్పూర్‌లోని వ్యాపార సముదాయాలు

నస్పూర్: వ్యాపార, వాణిజ్య కేంద్రాలకు వర్తక లైసెన్స్ (టేడ్ లైసెన్స్)లు తీసు కోవాల్సి ఉంటుంది. మున్సిపాలి టీకి ఆదాయం కూడా వస్తుంది. ఆ దిశగా అధికార యంత్రాం గందృష్టి పెట్టకపోవడంతో ఇన్నాళ్లు పలువురు వ్యాపారులు లైసెన్స్‌లు తీసు కోలేదు. వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్‌లు పొందడం వలన కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించ లేదు. గడిచిన రేండేళ్ల కాలంలో పట్టణంలో షాపింగ్ మాల్స్, కిరాణాలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్స్, వివిధ రకాల షోరూం, రెస్టారెంట్లు, మెడికల్ షాపులు తదితర వ్యాపార సముదాయాలు వెలిసాయి.

2023లో 643 వ్యాపార కేంద్రాలుండగా 413 దుకాణాలు లైసెన్స్‌లు పొందగా వీటి ద్వారా రూ.7.56 లక్షలు సమకూరాయి. 2024లో 700 వ్యాపార కేంద్రాలకు ఇప్పటి వరకు 383 వ్యాపార సంస్థలు లైసెన్స్‌లు పొందగా రూ.7.96 లక్షలు వచ్చాయి. ఈ నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం గడువు ముగుస్తోంది. ట్రేడ్ లైసెన్స్ యేటా రెన్యూ వల్ చేసుకోవాల్సి ఉంటుంది. లైసెన్స్‌ల జారీలో కొత్త విధానం రావడంతో రహదారి వెడల్పు ఆధారంగా ఆయా దుకాణాల కొలతలు తీసి లైసెన్స్ ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. లైసెన్స్ విధానం పక్కగా అమలు చేసినట్లయితే మున్సిపాలిటీకి ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది.

దుకాణదారులు లైసెన్స్ తీసుకోవాలి: కమిషనర్, సతీష్

మున్సిపాలిటీలో ప్రతీ ఒక్క వ్యాపారి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలి. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అందరికి వివరించి లైసెన్స్‌పై అవగాహన కల్పిస్తాం. లైసెన్స్‌లు అందరూ వ్యాపారులు పొందే విధంగా చర్యలు చేపట్టుతాం.

బుగ్గ జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో హరికృష్ణ

బెల్లంపల్లి, మార్చి 2: మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో జరిగే బుగ్గ రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో హరికృష్ణ పేర్కొన్నారు. శనివారం జాతర ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతర పనుల కోసం 20 మంది పారిశుధ్య కార్మికులను, 6 వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయానికి వెళ్లే దారిలో దుమ్ము లేకుండా ఓబీ డస్టు వేయాలని మందమర్రి, బెల్లంపల్లి జీఎంలకు సూచించామన్నారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని ఏఈని ఆదేశించారు. జాతరకు కాంటాచౌరస్తా నుంచి 5, కొత్త బస్టాండ్ నుంచి 5 బస్సులు నడపాలని ఆర్టీసీ డీఎంకు సూచించినట్లు తెలిపారు. పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఏసీపీని కోరినట్లు తెలిపారు. కన్నాల ఎంపీటీసీ ముడిమడుగుల మహేందర్, ఏసీపీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, అధికారులు, ఆలయ ఈవో, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



కస్తూర్బా పాఠశాలలో వంట గదిని పరిశీలిస్తున్న జడ్జి ముఖేష్

భీమిని, మార్చి 2: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేష్ అన్నారు. శనివారం కేజీబీవీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని గదులు అపరిశుభ్రంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌకర్యాలు, వసతులు, ఆహారంపై విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో రికార్డులు లేకపోవడంతో ప్రత్యేకాధికారి కవితను నిలదీశారు. విద్యార్థులకు పాఠశాలలో ఎదురవుతున్న ఇబ్బందులు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, చదువుపై ఆరా తీశారు. పాఠశాలలోని సోలార్ వాటర్ హీటర్ సిస్టంను పరిశీలించారు. రాష్ట్రీయ విద్యామిషన్ ఏఈ ప్రవీణ్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ బికర్ణదాస్, ఏపీపీ అజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, సీనియర్ న్యాయవాదులు అశోక్, గోపి కిషన్‌సింగ్, ఎస్ఐ ప్రశాంత్, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

బెల్లంపల్లి, మార్చి 2: రాష్ట్ర ప్రభుత్వం 11 వేల టీచర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా ఎన్‌ఎస్‌యూఐ నాయకులు శనివారం గ్రంథాలయం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శవర్ధన్ రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 70 రోజుల్లో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడంపై నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుందన్నారు. నాయకులు ఎనగందుల వెంకటేష్, ముద్దం శివ ప్రసాద్, హాజీబాబా, రవి యాదవ్, రాజలింగు, బాలకృష్ణ, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏసీసీ, మార్చి 2 : మంచిర్యాల పట్టణంలోని ఏసీసీ సబ్ స్టేషన్‌లో 11కేవీ లైన్ మరమ్మతు కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ ఏరియాకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, గౌతమినగర్, ఇస్లాంపుర ప్రాంతాలకు మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ



శశిధర్‌రెడ్డి, కుమారస్వామి

మందమర్రి టౌన్, మార్చి 2: మందమర్రి సీఐగా శశిధర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

తాండూర్: తాండూర్ సీఐగా కుమారస్వామి సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ శ్రీనివాసరావు మల్టీ జోన్‌కు బదిలీపై వెళ్లారు.

పార్లమెంట్ ఎన్నికలకు పార్టీలు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 2: రానున్న పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్‌తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకొంటున్నామన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సహాయక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటరు జాబితాలో 583 డూప్లికేట్ ఎపిక్ కార్డులను నిబంధనల మేరకు తొలగించామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదుకు ఎన్నికల సంఘం సూచనల మేరకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి సహాయకులను నియమించి అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లాల క్యారమ్ టోర్నమెంట్

బెల్లంపల్లి, మార్చి 2: రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు హైద్రాబాద్‌లోని మన్సూరాబాద్‌లోని కమ్యూనిటీ హాలులో సీనియర్ అంతర్ జిల్లా క్యారమ్ టోర్నమెంట్ జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజన్నలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళలు, వెటరన్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. ఎంట్రీలను ఈనెల 6లోగా పంపాలన్నారు. గెలుపొందిన క్రీడాకారులు జాతీయ పోటీలకు ఎంపికచేస్తామన్నారు. వివరాలకు 9440010404లో సంప్రదించాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నెన్నెల, మార్చి 2: మెట్‌పల్లిలో రూ. 5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శనివారం ఎంపీటీసీ దాగం రమేష్ ప్రారంభించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు అంతర్గత రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. యూత్ ప్రెసిడెంట్ లావుడ్య రమేష్, నాయకులు దుగుట రాజం, సంతోష్, బొల్లుకుంట్ల శంకర్, బెడ్డల తిరుపతి, రమేష్, ఎండీ షఫీ పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి

భీమిని, మార్చి 2: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేష్ అన్నారు. శనివారం రైతు వేదికలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడారు. విద్యార్థులకు ఏదైన సమస్య వచ్చినప్పుడు భయపడకుండా ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. బాలికల హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైన సమస్య వచ్చినప్పుడు డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా మండల లీగల్ కౌన్సెలింగ్ అథారిటీ బెల్లంపల్లి కోర్టుకు పోస్టు కార్డు ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మొబైల్ ఫోన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి సమీర్ పాడిన పాటకు న్యాయమూర్తి ముఖేష్ పెన్నును బహూకరించారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని, ఖర్జీభీంపూర్ నుంచి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిప్ప మనోహర్, న్యాయవాదులు గోపికిషన్ సింగ్ ఠాకూర్, దుద్దిళ్ల అశోక్, తహసీల్దార్ బికర్ణదాస్, ఎస్ఐ ప్రశాంత్, ఇన్‌చార్జి హెచ్‌ఎం సువర్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ఏసీసీ, మార్చి 2: జిల్లా కేంద్రంలోని శాలివాహన పవర్ ప్లాంటు కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం 32వ రోజుకు చేరుకున్నాయి. బీఎంఎస్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజుయాదవ్, పవర్ ప్లాంటు కార్మిక సంఘం అధ్యక్షుడు కుంట శంకర్‌లు మాట్లాడుతూ పవర్ ప్లాంటు మూసివేసి 15 నెలలు గడుస్తున్నా కార్మిక చట్టం ప్రకారం చెల్లించాల్సిన క్లోజింగ్ బెనిఫిట్స్ చెల్లించకుండా యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. సత్యనారాయణ, ఆనందరావు, తిరుపతి పాల్గొన్నారు.

పాఠశాలకు అనుమతులు ఇవ్వవద్దు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 2: జన్మభూమినగర్‌లో గల ఎథిక్ అకాడమీ పాఠశాలకు అనుమతులు ఇవ్వకూడదని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శనివారం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్‌లు కొనసాగిస్తున్నారన్నారు. శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, చేరాల వంశీ, సంజయ్ పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



పల్స్ పోలియో పోస్టర్లను విడుదల చేస్తున్న డీఎంహెచ్‌వో

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 2: పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు పేర్కొన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో పల్స్ పోలియో పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలో 5 సంవత్సరాల లోపు పిల్లలు 75,727 మంది ఉన్నారని, పోలియో చుక్కలు వేయడానికి 459 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు పల్స్ పోలియోకు సంబంధించిన ఐఈసీ, లాజిస్టిక్స్ పంపించామని తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో కేంద్రాలు పనిచేస్తాయన్నారు. 4, 5 తేదీల్లో ఇంటింటికి తిరిగి చుక్కలు వేయించుకోని పిల్లలకు వైద్య సిబ్బంది వేస్తారని తెలిపారు. పిల్లలకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. డీఐవో అనిత, పీవో నీరజ, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయ పూర్ణిమ, బుక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: పల్స్ పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వైద్యాధికారి సత్యనారాయణ తెలిపారు. మండలంలో 5 సంవత్సరాల పిల్లలు 3019 మంది ఉండగా ఇందుకోసం 20 బూత్‌లు ఏర్పాటు చేసి మండలాన్ని మూడు రూట్లుగా విభజించామని పేర్కొన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి



తవక్కల్ పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్, మార్చి 2: విద్యాభివృద్ధే లక్ష్యంగా పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పట్టుదలతో పని చేయాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని తవక్కల్ పాఠశాల భవనం ప్రారంభంతోపాటు వేడుకలకు ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని, విద్యార్థి దశలో విద్యాబోధనపై ఏకాగ్రత పెంచుకోవాలని, క్రీడల్లో రాణించాలని తెలిపారు. ఎన్ని ఆస్తులు, సిరి సంపద ఉన్న తరిగిపోతాయి కాని విద్య ఒక్కటే శాశ్వతంగా ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో దేశ ప్రగతికి మూల స్తంభాలు విద్యార్థులే అన్నారు.

పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన వారికి ఆర్థిక సహాయం అందిస్తున్న కరస్పాండెంట్ అజీజ్‌ను అభినందించారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఎంఈవో పోచయ్య, హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ (లి)
హెడ్ ఆఫీస్: మార్కెట్ రోడ్, మంచిర్యాల-504 208
ఫోన్: 08736- 254856,253537

45వ సర్వసభ్య సమావేశము నోటీసు

యూనివర్సల్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ మంచిర్యాల వారి 45వ సర్వసభ్య సమావేశము తేది : 20-03-2024 బుధవారం రోజున మ॥ 3-30 గం.లకు మంచిర్యాల మార్కెట్ రోడ్డులోని బ్యాంకు స్వంత భవనము నందు జరుగును. కావున సభ్యులందరు తమ గుర్తింపు కార్డు తీసుకొని సమావేశమునకు రావలసినదిగా కోరుచున్నాము.

-: ఎజెండా :-
1) 2023-2024 అర్థ వార్షిక నివేదిక సమర్పణ
2) 30-09-2023 నాటి లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టిక (ఆడిట్ కానిది) ఆమోదించుట
3) 2023-2024 అర్థ సంవత్సర ఆదాయ, వ్యయాలను ఆమోదించుట
4) 01-04-2024 నుండి 30-09-2024 వరకు బడ్జెట్ సమర్పణ.
5) అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశములు.
గమనిక :- పైన సూచించిన సమయమునకు "కోరమ్" పూర్తి కానిచో నిరీక్షించి సాయంత్రం 4-30 గం॥లకు ఇదే స్థలంలో సమావేశము జరుగును

తేది : 02-03-2024
స్థలం : మంచిర్యాల
సం/- K.V.S.N. మూర్తి
I/C ముఖ్య కార్యనిర్వహణ అధికారి
(I/c C.E.O)

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

WANTED
★ ఒమేగా హోమ్స్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనము. జీతం: 20k. Ph: 8977639662, 8977639663
AJH-14162

SITUATION VACANT
★ Wanted Insurance Advisers. Salary Basic Conditions Apply 98480 73605
AJH-01604

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314
క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

GLOBAL CINEMAS LLP

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల




మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



AMB CINEMAS GACHHIBOWLI, 4:15 p.m.
SUJANA FORUM PRISTAGE MALL - KPHB, 11:00 p.m. |
CENTRAL MALL - PANJAGUTTA, 4:20 p.m. |
GVK ONE - BANJARA HILLS, 1:50 p.m. |
SATTVA NECKLACE MALL - KAVADIGUDA, 6:40 p.m. |
GSM MALL - MIYAPUR, 4:50 p.m. |
MANTRA MALL - ATTAPUR, 1:50 p.m.

మహాశివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల



B M CREATIONS RELEASE

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి- కూకట్‌పల్లి
7.30,11.30,2.45,6.30,9.45

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

మాక్ పోలింగ్

కాసిపేట, మార్చి 2: దేవాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు తరగతి లీడర్లను ఎన్నుకునేందుకు మాక్ పోలింగ్ నిర్వహించారు. అనంతరం ఎన్నికైన తరగతి లీడర్లను ప్రధానోపాధ్యాయుడు రాథోడ్‌రమేష్ అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రజాస్వామ్యం విలువలు, ఆవశ్యకత తెలిపేందుకు మాక్ పోలింగ్ నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏసీసీ: పాత మంచిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నమూనా ఎన్నికలు నిర్వహించారు. పోటీ చేసే అభ్యర్థులుగా, పోలింగ్ సిబ్బందిగా, ఏజెంట్లుగా, పోలీసులుగా రిటర్నింగ్ అసిస్టెంట్ కమిషనర్ లుగా విభజించి ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. ఇన్‌చార్జి హెచ్ఎం సాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 2: జిల్లాలో టెక్నో, కరికులం, ఐఐటీ, జేఈఈ పేర్లతో నడిపిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి వినతి పత్రం అందించారు. నిబంధనల ప్రకారం పాఠశాలల వెనుక ఎలాంటి పేర్లు ఉండకూడదని, అయినా ప్రైవేటు పాఠశాలలు తోక పేర్లు పెట్టి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయన్నారు. వెంటనే ఈ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మద్యం దుకాణంలో చోరీ

బెల్లంపల్లి, మార్చి 2 : పట్టణంలోని చౌడేశ్వరి దగ్గర గల హైటెక్ వైన్స్‌లో శుక్రవారం రాత్రి చోరీ జరిగినట్లు టూ టౌన్ ఎస్ఐ రమేష్ తెలిపారు. షాపు పైన రేకులను తొలగించి షాపులోకి వెళ్లి రూ.7వేల నగదుతో పాటు రూ.50 వేల విలువ గల మద్యం సీసాలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సీసీ కెమెరాలో దొంగతనం దృశ్యాలు రికార్డు అయ్యాయన్నారు. షాపు యాజమాని రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

చెన్నూరు, మార్చి 2: పట్టణంలోని పెద్ద చెరువు కట్ట సమీపంలో యువకుడు కత్తితో పొడుచుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కోటపల్లి మండలం శంకర్‌పూర్ గ్రామానికి చెందిన తాండ్ర తిలక్ (27) ఆటో డ్రైవర్ శనివారం సాయంత్రం చెరువు కట్ట ప్రాంతంలో కత్తితో కడుపులో పొడుచుకున్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



రైతుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్

దండేపల్లి, మార్చి 2: ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లోఉన్న సమస్యల పరి ష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ సంధ్యరాణి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరి ష్కారానికి శనివారం చింతపల్లిలో రైతుల భూసమస్యలు తెలుసుకొన్నారు. అపరిష్కృత దరఖాస్తుల వివరాలు కంప్యూటర్‌లో పొందుపరుస్తున్నామన్నారు. ఈనెల 9వరకు అన్నిగ్రామాలలోని భూసమస్యల పరిష్కారంపై రైతులనుంచి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి పాటుపడుతామన్నారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

కోటపల్లి, మార్చి 2: గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ రాజేందర్ కోరారు. శనివారం బొప్పారంలో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలుచేపట్టారు. గ్రామస్థులు అసాంఘికశక్తులకు అవకాశం ఇవ్వవద్దని, గ్రామంలోకి కొత్తవారు ఎవరైనావచ్చినా అనుమానాస్పదంగా కనిపించినా తమకు సమాచారం ఇవ్వాలనికోరారు. ముఖ్యంగా యువత పెడదారి పట్టకుండా చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉపాధిపొంది సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

పంటల పరిశీలన

చెన్నూరు, మార్చి 2: మండలంలోని కొమ్మెరలో వరి, మిరప పంటలను ఏఈవో సాగర్ పరిశీలించారు. పంటల్లోతీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను రైతులకు వివరించారు. యాజమాన్య సాగు పద్ధతులను వివరించి ఏమైనా సందేహాలుంటే సంప్రదించాలని సూచించారు.

పాఠశాలలకు అటవీశాఖ వితరణ

నెన్నెల, మార్చి 2: రాష్ట్ర అటవీఅభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అధికారులు శనివారం మైలారం, నార్వాయిపేట పాఠశాలలకు కుర్చీలు, ఫ్యాన్లు అందజేశారు. కార్పొరేట్ సోషల్‌రెస్పాన్స్(సీఎస్‌ఆర్)లో భాగంగా పాఠశాలల్లో కనీస సౌకర్యాల కల్పనకు తమవంతు సాయం చేస్తున్నామని టీఎస్‌ఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతల్లో సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నోడల్‌ఆఫీసర్ దండనాయకల ప్రకాష్ రావు, మంచిర్యాల, బెల్లంపల్లి రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్‌కుమార్, వి.సునీత, డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ నరేష్, పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాసచారి, కోడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా శ్రీపాదరావు జయంతి

ఏసీసీ, మార్చి 2: దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, కమిషనర్ మారుతి ప్రసాద్‌లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా శ్రీపాదరావు రాష్ట్రానికి ఎనలేని సేవలందించారని పేర్కొన్నారు. కౌన్సిలర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నస్పూర్: మున్సిపల్ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ సతీష్‌లు మాట్లాడుతూ ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కౌన్సిలర్ చిడాం మహేష్, సుమతి మల్లేష్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. జడ్పీ సీఈవో గణపతి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చెన్నూరు: మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి చెన్నూరులోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, ఎంపీవో అజ్మత్ ఆలీ, ఏపీవో గంగాభవానీ, సిబ్బంది పాల్గొన్నారు.

కోటపల్లి: స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి ఎంపీపీ మంత్రి సురేఖ, ఎంపీడీవో ఆకుల భూమన్నలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యాలయం సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

దండేపల్లి: ప్రజల గుండెల్లో శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయమని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అన్నారు. శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఎంపీపీ శ్రీనివాస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో పాలుపంచుకున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాదరావు ఎల్లంపల్లిగా నామకరణ చేసి ఆయన సేవలను గౌరవించారన్నారు.



జడ్పీ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో నివాళి

తహసీల్దార్ సంధ్యరాణి, ఎంపీడీవో జేకే ప్రసాద్, డీటీ విజయ, ఎంపివో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఎంపీటీసీ సంతోష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, కో ఆప్షన్ సభ్యుడు జాహెద్ ఆలీ, సునీల్, గంగారం, మహబూద్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: శ్రీపాదరావు జయంతిని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

రామకృష్ణాపూర్: క్యాతన్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. చైర్‌పర్సన్ జంగం కళ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిషనర్ మురళీకృష్ణ, కౌన్సిలర్లు సత్యనారాయణ, రాజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం: ఎంపీడీవో కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ భుక్య తిరుమల, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, పంచాయతీ అధికారి సతీష్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు భుక్య లక్ష్మణ్, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ గుర్రం మంగశ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో రాజేశ్వర్, ఎంపీవో బీరయ్య, శ్రీనివాస్‌యాదవ్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వకపోవడంపై సభ్యుల ఆగ్రహం

కాసిపేట: కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సమాచారం లేకుండా నిర్వహించడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షురాలు రొడ్డ లక్ష్మీ, వైస్ ఎంపీపీ విక్రమ్‌రావు, సభ్యులకు సమాచారం ఇవ్వకుండానే ఎంపీడీవో కార్యాలయంలో జయంతి నిర్వహించడం ఏమిటని వైస్ ఎంపీపీ ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారం కోల్పోయినంత మాత్రాన మండల సభ్యులకు సరైన గౌరవం ఇవ్వకపోవడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రోటోకాల్ పాటించి సమాచారం ఇవ్వాలన్నారు.

ఉద్యోగాలు సాధించి.. ప్రశంసలు పొంది...



కారెంగుల స్వాతి, గోదారి మౌనిక, మునిగల శ్వేత, మాడిశెట్టి వినీత

చెన్నూరు, మార్చి 2: చెన్నూరు పట్టణంలో పలువురు మూడు ఉద్యోగాలు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం విడుదలైన గురుకుల ఫలితాల్లో జిల్లాలోని పలువురు ఈ ఘనత సాధించారు.

- పట్టణానికి చెందిన కారెంగుల స్వాతి గురుకుల విద్యాలయ ఉపాధ్యాయ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గృహిణిగా కుటుంబ బాధ్యతలను మోస్తూ ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంఏ ఇంగ్లీష్, బీఎడ్ పూర్తి చేశారు. అనంతరం యూజీసీ నెట్, సెట్‌లో ఉత్తీర్ణత సాధించారు. గురుకుల పాఠశాల ఉపాధ్యాయ ఫలితాల్లో డీఎల్, జేఎల్, టీజీటీ పోస్టులకు ఎంపికయ్యారు. డీఎల్ వృత్తిని ఎంచుకున్నారు.
- చెన్నూరులోని చెల్లాయిపేటకు చెందిన గోదారి మౌనిక ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించారు. ఇటీవల విడుదలైన గురుకుల ఫలితాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ (ఇంగ్లీష్) ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న మౌనిక ప్రస్తుత ఉస్మానియా యూనివర్శిటీలో పీహెచ్‌డీ చేస్తున్నారు.
- చెన్నూరులోని పబ్బావాడకు చెందిన మునిగల శ్వేత గురుకుల విద్యాలయ ఫలితాల్లో సత్తా చాటారు. ఎంఏ బీఈడీ పూర్తి చేసిన శ్వేత పీజీటీ, టీజీటీ, జేఎల్ పరీక్ష రాశారు. ఫలితాల్లో ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శ్వేత జూనియర్ లెక్చరర్ వృత్తిని ఎంచుకున్నారు.
- గురుకుల విద్యాలయాల ఫలితాల్లో చెన్నూరుకు చెందిన రేండ్ల ప్రశాంత్ డిగ్రీ అధ్యాపకునిగా ఎంపికయ్యారు. పీజీ ఉస్మానియా యూనివర్శిటీలో పూర్తి చేసి సెట్ అర్హత సాధించారు. ఉద్యోగం సాధించిన ప్రశాంత్‌ను డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు జగ్‌పాల్, రాంచందర్, రాజవేఖర్, సురేష్‌లు సన్మానించారు.
- దండేపల్లి: మండల కేంద్రానికి చెందిన మాడిశెట్టి రాజన్నలక్ష్మి దంపతుల కూతురు వినీత మూడు ఉద్యోగాలు సాధించారు. వినీత కన్నెపల్లి కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకాధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. గురుకుల ఫలితాల్లో టీజీటీ, పీజీటీ, జేఎల్‌లో కొలువులు సాధించారు.



ప్రశాంత్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

ఏసీసీ, మార్చి 2: ఆదిలాబాద్‌లో ఈ నెల 4న నిర్వహించనున్న బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారని, సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లాకు వస్తున్న ప్రధానికి ఘనంగా స్వాగతం పలుకుతామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి భాష, ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్, అమురాజుల శ్రీదేవి, జైన్, దుర్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం

దండేపల్లి, మార్చి 2: బీజేపీ మండల అధ్యక్షుడిగా వెల్గనూర్ గ్రామానికి చెందిన గోపతి రాజయ్య రెండోసారి నియమితులయ్యారు. శనివారం జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి ప్రబారి కోప్పు బాషాల సమక్షంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కర్నాల కిషన్, తోడేటి హరికృష్ణ, నెల్కి మల్లయ్య, బండే సత్యం, నందర్క్ సుగుణ, పత్తిపాక సంతోష్, ముత్తే అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా బండే రవిగౌడ్, ఎంబడి సురేందర్, సిపిరిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శులుగా సీపతి సతీష్, కాశెట్టి లచ్చన్న, రాజేష్, వెంకటేష్, సత్తయ్య, చెంద్రయ్య, వెంకటేష్, తిరుపతి, రాయమల్లు, కోశాధికారిగా చీర్ల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఐదుగురు ఎన్నికయ్యారు. అలాగే అనుబంధ సంఘాల అధ్యక్షులను నియమించారు. పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రజినేష్‌జైన్ పాల్గొన్నారు.

ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ప్రారంభం

మందమర్రిరూరల్, మార్చి 2: ప్రజాపాలన హెల్ప్ డెస్క్‌ను శనివారం ఎంపీడీవో రాజేశ్వర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల్లో వివరాలు సరిగ్గా ఇవ్వలేని వారు వాటిని సరి చేసుకోవచ్చని సూచించారు. మాజీ సర్పంచు కొమురయ్య, రవీందర్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ సభను జయప్రదం చేయండి

ఆసిఫాబాద్, మార్చి 2: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 4న నిర్వహించే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మొదటిసారిగా ప్రధాని ఉమ్మడిజిల్లాకు రానున్నారని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా నుంచి సమరశంఖం పూరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా నుంచి పెద్దసంఖ్యలో ప్రజలు, పార్టీనాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు మురళీధర్, శ్రీనివాస్,సూర్యప్రకాష్,శ్రీధర్, శ్రీనివాస్, శ్రావణ్‌గౌడ్, సుచిత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

బెజ్జూరు: ప్రధాని బహిరంగసభను విజయవంతం చేయాలని బీజేపీనాయకులు కోరారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ 41 సంవత్సరాల తరువాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు భారత ప్రధానమంత్రి వస్తున్నారని అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మండలంనుంచి బస్సులు ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో నాయకులు బాలకృష్ణ, మనోహర్‌గౌడ్, శంకర్, తిరుపతి, భిక్షపతి, దిగంబర్,రాజారాం, వసీఉల్లాఖాన్, తిరుపతి, కిష్టయ్య, నారాయణ, మహేష్, రమేష్, తిరుపతి పాల్గొన్నారు.

జైనూర్: ప్రధాని సభను విజయవంతం చేయాలని బీజేపీనాయకుడు ఆత్రం భీంరావ్ అన్నారు. మండలకేంద్రంలో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పెంచికలపేట: ప్రధానమంత్రి మోదీ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు వీరభద్రాచారి, అరుణ్ లోయ కోరారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంక్షిప్త సమాచారం..

బెజ్జూరు: అన్నివర్గాల అభివృద్ధే ప్రభుత్వధ్యేయమని బ్లాక్‌కాంగ్రెస్‌పార్టీ తాలూకా అధ్యక్షుడు శ్రీవర్ధన్ అన్నారు. గృహజ్యోతిపథకంకింద 200 యూనిట్ల ఉచితవిద్యుత్, రూ.500లకే సిలిండర్‌అమలుచేయడంతో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి వారు శనివారం క్షీరాభిషేకం చేశారు.

సిర్పూర్(టి)/దహెగాం: సిర్పూర్(టి), దహెగాం మండలాల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ నవత, స్పందన తెలిపారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ సర్‌సిల్క్‌కాలనీలో శనివారం ఎంఐఎం పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తోందన్నారు.

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ ఈసుగాం శివమల్లన్న జాతరపోస్టర్లను జాతరకమిటీ సభ్యులు, నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైలారపు మురళీధర్ మాట్లాడుతూ ఈ నెల7,8,9 తేదీల్లో శివమల్లన్న జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వాంకిడి: కోలాం గిరిజనులను విచారణ పేరుతో అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడితే సహించేది లేదని కోలాం సంఘం రాష్ట్రఅధ్యక్షుడు ఆత్రంభీంరావు అన్నారు. శని వారం కోలాం సంఘం నాయకులతో కలిసి వాంకిడి మండలంలోని రింగన్‌ఘాట్ గ్రామాన్ని సందర్శించారు.

ఆసిఫాబాద్ రూరల్: ప్రతిపాఠశాలలో గ్రంథాలయం పీరియడ్ తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు.

సిర్పూర్(యు): ప్రస్తుత ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావుకే బీజేపీ టిక్కెట్ ఇవ్వాలని ఆ పార్టీ మండల నాయకులు కోరారు.

లింగాపూర్: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని లింగాపూర్ ఎస్సై ప్రవీణ్ అన్నారు. గత నెలలో నిర్వహించిన డ్రంకన్‌డ్రైవ్‌లో మండలంలో ఐదు గురిపై కేసు నమోదవ్వగా శుక్రవారం ఆసిఫాబాద్ కోర్టులో ఒక్కొక్కరికి 2వేలచొప్పున జరిమానా విధించారని ఎస్సై తెలిపారు.

పీఎస్ ఎదుట గ్రామస్థుల బైఠాయింపు

- హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన మండువ గ్రామస్థులు

కాగజ్‌నగర్, మార్చి 2: కాగజ్‌నగర్ మండలం మండువ గ్రామంలో మూడురోజుల క్రితం హత్యకు గురైన రోజా కేసు విషయంలో పోలీసులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని నిందితుడికి ఉరిశిక్ష పడేట్టు చూడాలని కోరుతూ గ్రామస్థులు శనివారం ఈసుగాం పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు శైలజ, పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ రోజాను హత్య చేసి ఇప్పటికీ మూడు రోజులు గడిచిందన్నారు. ఇంతవరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు గురై కేసును నీరుగారిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కేసు విషయంలో ఎంత మంది ఉన్నా కూడా కఠినచర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రామన్‌కుమార్ మాట్లాడుతూ రోజా హత్య కేసును విచారిస్తున్నా మన్నారు.

ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

ఆసిఫాబాద్, మార్చి 2: దుదిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించామని అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు పాల్గొని శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా, శాసనసభాపతిగా అనేక పదవులలో ప్రజాసేవకు విశేష కృషిచేశారని కొనియాడారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ శ్రీపాదరావు జయంతిని ప్రభుత్వంఅధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే హరీష్‌బాబు మాట్లాడుతూ ప్రజాప్రతినిధినుంచి ఎమ్మెల్యేగా, శాసనసభ అధిపతిగా వివిధ పదవులను అలంకరించి ప్రజాశ్రేయస్సుకు కృషిచేశారన్నారు.



శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యేలు

కెరమెరి: మండలకేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణారావు, తహసీల్దార్ దత్తుప్రసాద్, డీటీ సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కెరమెరి, మార్చి 2: ఆశ్రమపాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని టీసీఆర్‌అండ్‌ఐటీ అడిషనల్ డైరెక్టర్ పద్మ అన్నారు. శనివారం ఆమె హట్టి, మోడి ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. త్వరలో జరిగే పదవతరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధంచేందుకు ప్రతివిద్యార్థి కృషిచేయాలన్నారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచంచారు. ఆమెవెంట ఏఈఎంవో ఉద్దవ్, ఏటీడీవో పురుషోత్తం, ఉపాధ్యాయులు ప్రేందాస్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పద్మ

జాతర స్థలాన్ని చదును చేయించిన ఎస్సై

వాంకిడి, మార్చి 2: మండలకేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో ఈనెల8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే జాతర ప్రాంగణాన్ని ఎస్సై సాగర్ శనివారం చదును చేయించారు. జాతరలో ఏర్పాటు చేసే దుకాణాల కోసం స్థలాన్ని చదును చేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. జాతరకు వాహనాలపై వచ్చే భక్తుల కోసం పార్కింగ్‌స్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మ దిన వేడుకలు

జైనూర్, మార్చి 2: మండలకేంద్రంలో శనివారం ఆసిఫా బాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగాపార్టీ అధ్యక్షుడు ఇంతి యాజ్‌లాలఖాన్ అధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు మేస్రంఅంబాజీరావ్ పాల్గొన్నారు.

సిర్పూర్(యు): మండల కేంద్రంలో శనివారం బీఆర్‌ఎస్‌పార్టీ శ్రేణులు కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, వైస్‌ఎంపీపీ ఆత్రం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: మండలంలోని భీమారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతోకలిసి బీఆర్‌ఎస్ నాయకులు ఆత్రంసక్కు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


లింగాపూర్: మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదినాన్ని లింగాపూర్ మండల బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.

రెబ్బెన: రెబ్బెనలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదినం సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలోని గర్భిణులకు, రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సౌందర్య ఆనంద్, మాజీసర్పంచి అహల్యదేవి తదితరులు పాల్గొన్నారు.



సిర్పూర్(యు)లో కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు





వేతన వేతలు

- అతిథి అధ్యాపకులకు అందని వేతనాలు
- సెలవులు ఉండవు..
- ఉద్యోగ భద్రత కరువు
- సమాన పనికి సమాన వేతనం లేదు

ఆరు నెలలుగా అందని వేతనాలు..

జిల్లాలో వివిధ కళాశాలల్లో 61మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తుండగా వీరికి ఆరు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదు. జిల్లాలోని మారుమూల మండలాల్లో వీరికి ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా పని చేయాల్సిందే. ఆ విధంగా మారుమూల మండలాలైన బెజ్జూరు, దహెగాం, జైనూరు, లింగాపూర్, తిర్యాణి తదితర మండలాల్లో పనిచేసే అధ్యాపకులు మాత్రం పట్టణాల నుంచి రాకపోకలు కొనసాగిస్తారు. ఆయా ప్రాంతాల్లో సరైన వసతులు లేక వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. దీంతో వారికి వచ్చే వేతనంలో సగం ప్రయాణ ఖర్చులకే పోతుంటాయి.

అవి కూడా నెలనెలా రావు. దీంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదు. అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత ఉంటుందా అంటే అదీ లేదు. ప్రతీ ఏటా వీరిని ప్రవేశాల అనంతరం నియమిస్తారు. వార్షిక పరీక్షలు ముగిసే వరకు మాత్రమే వీరిని పనిలో పెట్టుకుంటారు. తర్వాత నియామకం చేసుకుంటారో లేదో కూడా తెలియని పరిస్థితి. దీంతో తప్పని పరిస్థితుల్లో పని చేయక తప్పడం లేదని వాపోతున్నారు.

బెజ్జూరు, మార్చి 2: నిత్యం కళాశాలకు వస్తారు. రెగ్యులర్ అధ్యాపకుల మాదిరిగా విద్యార్థులకు బోధిస్తారు. సమాన పని చేస్తున్నా వేతనాల్లో మాత్రం ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ఉద్యోగ భద్రత ఉండదు. అన్నింటినీ తట్టుకుంటూ విధులు నిర్వహిస్తున్నా వేతనాలు నెలనెలా ఉండవు. ఇదీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేసే అతిథి అధ్యాపకుల పరిస్థితి.

- **వెంటాడుతున్న ఆర్థిక సమస్యలు..**

జిల్లాలో పదిహేను మండలాల పరిధిలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. జిల్లా పరిధిలోని కళాశాలల్లో 61మంది అతిథి అధ్యాపకులు పని చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1654మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తుండగా వీరంతా 2012నుంచి వివిధ కళాశాలల్లో పని చేస్తున్నారు. అవసరాన్ని బట్టి ప్రతి విద్యాసంవత్సరం విధుల్లోకి తీసుకుంటున్నారు. విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యాక వీరి నియామక ప్రక్రియ చేపడుతున్నారు. ఏడాదిలో 5-7నెలల వేతనం మాత్రమే అందుతుండటంతో ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి.

- **ఎవరితో చెప్పుకోవాలో తెలియక..**

గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి బోధిస్తున్న వారికి నెలనెలా వేతనాలు అందకపోవడంతో ఇంటి అద్దె చెల్లించేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి. నిత్యావసర సరుకులు కొనుగోలుకూ ఇబ్బందే. తమ ఆవేదన ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదని వాపోతున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలన్న లక్ష్యంతో పాఠాలు బోధిస్తున్నారు. రెగ్యులర్, ఒప్పంద అధ్యాపకులతో సమానంగా పని చేస్తున్నా తమను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- **సెలవులు లేవు.. అదనం ఉండదు..**

అతిథి అధ్యాపకులు నెలలో గరిష్ఠంగా 72 తరగతులు బోధించాల్సి ఉంటుంది. తరగతికి రూ.300 చొప్పున చెల్లిస్తుండగా గత విద్యాసంవత్సరం నుంచి రూ.390కి పెంచారు. వీరికి సెలవులు ఉండవు. బోధన ప్రాతిపదికన ఇస్తారు. నిర్దేశిత పీరియడ్ల కంటే ఎక్కువ బోధించినా అదనరంగా ఏమీ ఇవ్వరు. దీంతో ఎంత పనిచేసినా వేతనం చెల్లింపుల్లో మాత్రం ఏ మాత్రం మార్పు ఉండదు. వీరి నియామకంలో ప్రతి ఏటా ఆగస్టులో ఒక్కోసారి సెప్టెంబరు, అక్టోబరులో కూడా నియమిస్తారు. ఈ ఏడాది వీరిని ఆగస్టులోనే వివిధ కళాశాలల్లో నియామించారు. అయితే నెలనెలా వేతనాలు మాత్రం ఇవ్వని కారణంగా కుటుంబ పోషణ భారంగా మారుతోందని వాపోతున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి..

మారుతి, అతిథి అధ్యాపకుడు, బెజ్జూరు



అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. గంటల వారీగా కాకుండా తమకు కూడా నెలకు రూ.42వేలు వేతనం చెల్లించాలి.

ప్రభుత్వ హామీ నెరవేర్చాలి..

సురేష్, అతిథి అధ్యాపకుడు, బెజ్జూరు



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందు వారు ఇచ్చిన హామీని నెరవేర్చాలి. ఎన్నికల సమయంలో అతిథి అధ్యాపకులకు రూ.42వేల వేతనం ఇస్తామని చెప్పారు. ఆ దిశగా చర్యలు తీసుకొని తమను ఆదుకోవాలి.

కలెక్టర్‌గా వెంకటేష్ దోత్రె



వెంకటేష్ దోత్రె

ఆసిఫాబాద్, మార్చి 2: జిల్లా కలెక్టర్‌గా 2017 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వెంకటేష్ దోత్రెను నియమిస్తూ ప్రభుత్వముఖ్య కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల జరిగిన ఐఏఎస్‌ల బదిలీల్లో జిల్లా కలెక్టర్‌గా మొదటగా 2017ఐఏఎస్ బ్యాచ్‌కుచెందిన స్నేహశబరీష్‌ను జిల్లాకలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. తాజాగా జీహెచ్ఎంసీలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటేష్ దోత్రెను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కాగా ఇక్కడ మహిళా ఐఏఎస్‌లు జిల్లాకలెక్టర్‌గా పనోసేందుకు అయిష్టంగా ఉన్నట్లు అర్థమవుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్రంలో జరిగిన ఐఏఎస్‌ల బదిలీల్లో మొదట జిల్లాకు ఐఏఎస్ యాస్మిన్ బాషను బదిలీచేసి మరుసటిరోజే జగిత్యాల జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. తాజాగా అలాంటి పరిణామమే చోటుచేసుకుంది. మొదట జిల్లాకు స్నేహ శబరీష్‌ను నియమించింది. ఆమె ఇక్కడ పనిచేసేందుకు విముఖత చూపడంతో ఆమెను యథాస్థానంలో ఉంచి జిల్లాకలెక్టర్‌గా వెంకటేష్ దోత్రెను నియమిస్తూ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులను విడుదల చేశారు.

పురుగుల మందు తాగిన యువతి మృతి



నవనీత(ఫైల్)

బెజ్జూరు, మార్చి 2: మండలంలోని ఇందుర్‌గాం గ్రామానికి చెందిన కావుడె నవనీత(19) అనే యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఆయన కథనం ప్రకారం... కావుడె సునీత రెండేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతోంది. ఆసుపత్రులకు వెళ్లినా నయం కాలేదు. కడుపు నొప్పి తగ్గకపోవడంతో మనస్థాపానిక గురైన నవనీత గతనెల 2న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులమందు తాగి స్పృహ కోల్పో యింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం చికిత్స పొంది ఇంటికి వచ్చారు. శుక్రవారం మళ్లీ యువతీ అస్వస్థతకు గురికావడంతో మంచిర్యాల ఆసుపత్రికి తీసు కెళ్లేలోపే మృతిచెందింది. మృతురాలి తండ్రి దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ప్రెస్ క్లబ్‌పై ఎస్పీ జట్టు విజయం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 2: ఆసిఫాబాద్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం నిర్వహించిన క్రికెట్‌పోటీల్లో ఎస్పీ జట్టు విజయం సాధించింది. మొదట ఎస్పీ ఎలెవన్ టీం, ప్రెస్‌క్లబ్‌టీంలు తలపడగా 57పరుగుల తేడాతో ఎస్పీ ఎలెవన్ టీం విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎస్పీ ఎలవెన్ జట్టు నిర్ణీత 10ఓవర్లలో రెండువికెట్లు కోల్పోయి107పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన ప్రెస్‌క్లబ్ జట్టు ఏడువికెట్లు కోల్పోయి 50పరుగులు చేయడంతో ఎస్పీ ఎలెవన్‌జట్టు 57పరుగుల తేడాతో విజయంసాధించింది. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్యసీఐలు సతీష్, రమేష్, రాణాప్రతాప్, శ్రీనివాస్‌నాగరాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్, మార్చి 2: మున్సిపల్‌కార్మికుల పెండింగ్‌వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్‌చేశారు. శనివారం స్థానికంగా వారు మట్లాడుతూ జీవోనెం.60ప్రకారం కేటగిరివైజ్‌వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వారానికి ఒకరోజు సెలవుఇవ్వాలని కోరారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా శ్రీకాంత్, అధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా సమ్మయ్య, కోశాధికారిగా బాపురావు, సహయకార్యదర్శులుగా ప్రభాకర్,ఇస్తారి, శంకర్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు రాజేందర్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిరసన

రెబ్బెన, మార్చి 2: మండలంలోని రాంపూర్ గ్రామానికి బీటీ రోడ్డుకు ఏడాది క్రితం నిధులు మంజూరైనా ఇంతవరకు కాంట్రాక్టర్ పనులు చేయటం లేదని, దీన్ని నిరసిస్తూ శనివారం గ్రామస్థులు ధర్నా చేపట్టారు. వెంటనే రోడ్డు నిర్మించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం హెచ్చరించారు. విషయం తెలుసుకున్న ఎస్సై డీకొండ రమేష్ పరిస్థితిపై వాకబు చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు చల్లూరి వంశీ, చాపిడి శివ, కృష్ణ, రాంపూర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి: డీఎంహెచ్‌వో



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తుకారాం భట్

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 2: జిల్లాలో నేడు నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని డీఎంహెచ్‌వో తుకారాంభట్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులకు విధిగా తల్లిదండ్రులు పోలియో చుక్కల మందు వేయించాలన్నారు. రెగ్యులర్ టీకాలు వేయిస్తున్నప్పటికీ ఈ పోలియో చుక్కలు కూడా తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. జిల్లాలో 0-5ఏళ్లలోపు చిన్నారులు 57,362మంది చిన్నారులను గుర్తించామని, వీరి కోసం 22ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 80వేలకు పైగా వ్యాక్సిన్ డ్రాప్స్‌ని సిద్ధం చేశామన్నారు. చుక్కల మందు వేసేందుకు 672కేంద్రాల్లో 1700మందికిపైగా సిబ్బంది 80 రూట్లకు వెళ్లి వ్యాక్సిన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పోలియో చుక్కలను బస్టాండ్, రైల్వేస్టేషన్, ముఖ్య రద్దీకూడళ్లలో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమం కోసం 78మంది సూపర్‌వైజర్లు, 33ట్రాన్సిట్ పాయింట్లు, 22 మొబైల్ టీంలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో రహిత సమాజంకోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, అధికారులు, ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రోగ్రాం అధికారి సిద్దార్థ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలుడు మృతి



రిషికుమార్ (ఫైల్)

వాంకిడి, మార్చి 2: మండలంలోని కిరిడి గ్రామానికి చెందిన చౌదరి రిషికుమార్(4) శనివారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మృతుడి తల్లిదండ్రులు సరిత, సోమయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం తల్లి సరిత నీళ్ల మోటారు వేసి బట్టలు ఉతుకుతుండగా రుషికుమార్ ఆడుకుంటూ వచ్చి మోటారుకు అమర్చిన ఇనుపపట్టీని పటుకున్నాడు. దీంతో విద్యుదా ఘాతానికి గురయ్యాడు. గమనించిన తల్లి వెంటనే విద్యుత్ మోటారు నిలిపివేయడంతో బాలుడు స్పృహతప్పి పడిపోయాడు. వెంటనే సమీప బంధువులను పిలిచి రిషికుమార్‌ను చికిత్స నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

అక్రమ కలప పట్టివేత



పట్టుకున్న కలప, నిందితుడితో అటవీ అధికారులు

ఆసిఫాబాద్, మార్చి 2: రేంజ్‌పరిధిలోని దంతన్‌పల్లి సెక్షన్‌లో శనివారం అటవీఅధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ ఎఫ్ఆర్వో అప్పల కొండ తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారం మేరకు ఆసిఫాబాద్ వైపు వస్తున్న టాటా ఇండికా కారు(ఏపీ22వీ 1202)ను డిప్యూటీ రేంజ్ అధికారి ప్రవీణ్‌కుమార్ తనబృందంతో కలిసి తనిఖీ చేయగా కలప లభ్యమైనట్టు తెలిపారు. కారు అనుమానాస్పందగా కనపించడంతో జెండాగూడ ప్రాంతంలో ఆపడానికి సిబ్బంది ప్రయత్నించగా నిందితుడు కారును వదిలి పారిపోవడంతో వెంబడించి పట్టుకుని రేంజ్ కార్యాలయానికి తరలిం చినట్లు తెలిపారు. తనిఖీలో 11కలప దుంగలు పటుకోగా వాటి విలువ రూ.67వేలు ఉంటుందన్నారు. ఈ దాడుల్లో అధికారులు మహేందర్, రాజేష్,అనీల్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీఈవో



విద్యార్థులకు ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న డీఈవో అశోక్

వాంకిడి, మార్చి 2: పదవతరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో అశోక్ అన్నారు. శనివారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో జరుగుతున్న ప్రిఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. విద్యార్థులను ఉత్తమ ఫలతాలు సాధించే దిశగా సన్నద్ధం చేయాలన్నారు. విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ ఉపాధ్యాయులు బోధించిన అంశాలను మదిలో ఉంచుకొని భయం వీడి పరీక్షలకు హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షసామాగ్రి పంపిణీ చేశారు. అనంతరం 9వతరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఉదయ్ బాబు, ఉపాధ్యాయులు మదుకర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్‌బాబు పరీక్షసామగ్రిని శనివారం అందజేశారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు, కృష్ణమాచార్యులు, మదుకర్, సంతోష్, సత్యనారాయణ, దీపక్, ప్రధానోపాధ్యా యుడు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జీరో బిల్లింగ్ ప్రారంభం

కాగజ్‌నగర్ టౌన్/రెబ్బెన/సిర్పూర్(యు), మార్చి 2: గృహజ్యోతి పథకంలో భాగంగా కాగజ్‌నగర్, రెబ్బెన, సిర్పూర్(యు) మండలాల్లో జీరో బిల్లింగ్ చేసే ప్రక్రియకు ట్రాన్స్‌కో అధికారులు శనివారం శ్రీకారం చుట్టారు. సిర్పూర్ (యు)మండలంలోని మహగాంలో జేఎల్ఎం శ్రావన్‌కుమార్ మాట్లాడుతూ 200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకొనే వారు ఇకపైనుంచి ఎల్లాంటి విద్యుతు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. దీంతో విద్యుతు వినియోగదారులు హర్షంవ్యక్తంచేశారు. కాగజ్‌నగర్‌లో ట్రాన్స్‌కో అధికారులు తుకారం, ఎడీఈ శ్రీనివాస్, ఏఈలు కమలాకర్, జగన్‌మోహన్, సిబ్బంది, రెబ్బెనలో కాంగ్రెస్‌పార్టీనాయకులు లావుడ్యా రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గం దేవాజీ తదితరులు పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

వాంకిడి, మార్చి 2: మండలంలోని జీవీపీ ఆగ్రో జిన్నింగ్‌మిల్లులో షార్ట్ సర్క్యూట్‌తో శనివారం అగ్నిప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సీసీఐ ద్వారా పలుమిల్లులలో పత్తికొనుగోలు నిర్వహిస్తున్నారు. ఫ్యాక్టరీలో పత్తి జిన్నింగ్ చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు పత్తిలో పడడంతో మంటలు అంటుకున్నాయి. ఈవిషయం తెలుసుకున్న సిబ్బందివెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు. సంఘటన స్థలాన్ని సీసీఐ అధికారి, ఎస్సై సాగర్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో ఎలాంటి నష్టం జరగలదేని జిన్నింగ్‌మిల్లు యజమాని అవినాష్ తెలిపారు.

లక్‌పతి దీదీ పథకంతో ఆర్థికంగా ఎదగాలి

జైనూర్, మార్చి 2: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న లక్‌పతి దీదీ పథకంతో స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీఆర్డీవో పీడీ సురేందర్ అన్నారు. స్థానికఐకేపీ భవనంలో శనివారం జైనూర్, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాల స్వయంసహాయక సంఘాలకు లక్‌పతి దీదీపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో మహిళసమాఖ్య అధ్యక్షురాలు కొడపమోతుబాయి, ఏపీఎం సుజాత, కోఆర్డినేటర్‌అన్నాజీ, మహిళలు పాల్గోన్నారు. జగదీష్,రాజ్‌కుమార్,సీసీలు పాల్గొన్నారు.



107శాతంతో శ్రీరాంపూర్ ముందంజ: జీఎం



భవనాన్ని ప్రారంభిస్తున్న జీఎం

శ్రీరాంపూర్, మార్చి 2: బొగ్గు ఉత్పత్తిలో 107శాతంతో శ్రీరాంపూర్ ఏరియా ముందంజలో ఉందని జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఆయన జీఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉత్పత్తి లక్ష్యసాధనకు మార్చి31 వరకు అవకాశం ఉందన్నారు. అన్నిగనుల్లో లక్ష్యాన్ని చేరుకుంటామని తెలిపారు. అండర్‌గ్రౌండ్ గనుల్లో 13లక్షల 5వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యం కాగా, 12లక్షల 2వేల 340 టన్నులు, ఉపరితలగనుల్లో 5లక్షల 25వేల టన్నులు ఉత్పత్తి చేయాల్సి ఉండగా, 5లక్షల 62వేల 61 టన్నుల ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ఓసీపీలలో ఓబీలక్ష్యాన్ని చేరుకునేందుకు తగినఏర్పాట్లు చేస్తామన్నారు. రోడ్డు, రైలుమార్గాల ద్వారా 6లక్షల 17వేల 86టన్నులు రవాణ చేసినట్లు వివరించారు. సమావేశంలో ఎస్‌వోటు జీఎం పురుషోత్తమ రెడ్డి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, డీజీఎం(ఈఐడీ) చిరంజీవులు, డిప్యూటీ పర్సనల్ అధికారి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నూతన భవనం ప్రారంభించిన జీఎం..

శ్రీరాంపూర్ ఓసీపీలో సీహెచ్‌పీ ఉద్యోగులు, అధికారులకు పాలనాపరంగా అందుబాటులో ఉండేందుకు రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఏరియా జీఎం బి సంజీవరెడ్డి శనివారం ప్రారంభించారు. ఉద్యోగుల సౌకర్యార్థం భవనం నిర్మించామన్నారు. కార్యక్రమంలో పీవో వి పురుషోత్తమరెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు జీఎం అభినందన..

ఆర్కే6 గని ఉద్యోగులకు జీఎం బి సంజీవరెడ్డి శనివారం అభినందనలు తెలిపారు. గని వార్షిక ఉత్పత్తి లక్ష్యం లక్ష 80వేలు కాగా, 30రోజులు మిగిలి ఉండగానే సాధించడం అభినందనీయమన్నారు. ఈ గని ప్రతిసారి అన్నిఅంశాల్లో ముందంజలో ఉంటుందని, ఈసారికూడా అదే వరంపరను కొనసాగించిందన్నారు. కార్యక్రమంలో ఏజెంట్ ఏవీ రెడ్డి, మేనేజర్ తిరుపతి, ఏరియా రక్షణాధికారి ఎ శ్రీధర్, గని రక్షణాధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గనులపై మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

శ్రీరాంపూర్, మార్చి 2: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని జీఎం బి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించారు. శ్రీపాదరావు సామాన్య కుటుంబంలో పుట్టి రాజకీయంలో అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని శనివారం ఎస్టీపీపీలో ఘనంగా నిర్వహించారు. ఏజీఎం రమణ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారుల సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ సత్యనారాయణరెడ్డి, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ జనరల్ మేనేజర్ మచ్చగిరి నరేందర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఎజీఎం తిర్మల్‌రావు, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్, బెహెర, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

గనిపై సౌకర్యాలు కల్పించాలి

కాసిపేట, మార్చి 2: కాసిపేట 2వ గనిపై కనీస సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు శనివారం గని మేనేజర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ మాట్లాడుతూ కాసిపేట2వ గనిలో కార్మికులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటారు సైకిల్ షెడ్డు లేకపోవడంతో బైక్‌లు పంక్చర్ కావడంతోపాటు కలర్ పోతోందన్నారు. క్వార్టర్లులేని కార్మికులకు హెచ్ఆర్ఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సుభాష్‌చంద్రబోస్, నర్సయ్య, చంద్రయ్య, నీలయ్య పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా సేవా సమితి

మందమర్రి టౌన్, మార్చి 2: మహిళాసంక్షేమం, సాధికారతే లక్ష్యంగా సింగరేణిసేవాసమితి పని చేస్తుందని ఆ సేవాసమితి అధ్యక్షురాలు సవిత మనోహర్ అన్నారు. శనివారం పట్టణంలోని సీఆర్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు పలు క్రీడాపోటీలతో పాటు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే పలు వృత్తి శిక్షణ కోర్సులు కొనసాగుతున్నాయన్నారు. కార్మిక, కార్మికేతర కుటుంబాల మహిళలు చాలామంది శిక్షణ పొంది సొంతగా దుకాణ సముదాయాలు ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సేవాసమితి కోఆర్డినేటర్లు కార్యక్రమవిజయవంతానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో సేవాసమితి కోఆర్డినేటర్ ఎండి ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్‌వోటు జీఎం

శ్రీరాంపూర్, మార్చి 2: శ్రీరాంపూర్ ఏరియా ఎస్‌వోటు జీఎంగా వి పురుషోత్తమరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో శ్రీరాంపూర్ ఓసీపీ ప్రాజెక్ట్ అధికారిగా పని చేశారు. ఆయనను జీఎం బి సంజీవ రెడ్డి సన్మానించారు. శ్రీరాంపూర్ ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకలో పురుషోత్తమ రెడ్డి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్ పాల్గొన్నారు.





